తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం
10 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ధర్మారం,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పత్తిపాక గ్రామంలోని పల్లె దవాఖానా, అంగన్వాడి సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మల్లాపూర్ లోని సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, బంజేరుపల్లి లోని ప్రాథమిక పాఠశాల,లంబాడి తండా లోని ప్రాథమిక పాఠశాల, ధర్మారం గెస్ట్ హౌస్, తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం, నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన పనులను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పత్తిపాక ఉన్నత పాఠశాలలో ర్యాంపు, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. మల్లాపూర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు వంట గది సెక్షన్ , డార్మెంటరీ మరమ్మత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.లంబాడితండా (బి) ప్రాథమిక పాఠశాలలో ప్రహరి గోడ నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. ధర్మారం మండలంలో



ఉన్న పంచాయతీ రాజ్ అతిథి గృహం మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయం పరిశీలించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండ్ చేయాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నిరుపేదలకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయలు ముందస్తు రుణం అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ధర్మారం మండలంలో కోటి 56 లక్షల ఎంతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పనులను పరిశీలించి పనులు 40 రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ధర్మారం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రమేష్,పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.







## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):**
పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరాబాద్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డి తో మాట్లాడుతూ... ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్ లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం అని ఇష్టానుసారంగా ప్రకటించవద్దని ఆ వ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

### ఇందిర సౌర గిరి జల వికాస పథకం

# లబ్ధిదారులను గుర్తించాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**
జిల్లాలో అర్హులైన గిరిజన పోడు పట్టాదారులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇందిర సౌర గిరి జల వికాసం పథకం ద్వారా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో అర్హులైన వారిని లబ్ధిదారులుగా గుర్తించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన గిరి జల వికాసం పథకం అమలుపై జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ పథకం అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

మిగతా 9లో




## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను

# వెంటనే అమలు చేయాలి

○మోత్కురావుపేట-చందుర్తి రోడ్డును పూర్తి చేయాలి ○యూరియా విషయంలో రైతన్నకు తీవ్ర నష్టం వాటిల్లింది
○కలికోట- సూరమ్మ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలి ○బిఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మి నరసింహ రావు..

**మేడిపెల్లి,సెప్టెంబర్ 9(జనంసాక్షి):**
ఉమ్మడి మేడిపెల్లి మండలం లోని మాట్లాడుతూ అబద్ధపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా మోసం చేయడం మానుకొని వారికి సుపరిపాలన అందించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు.మంగళవారం మేడిపల్లి-భీమారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన గౌరవ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు గెలిచి 21 నెలలు గడుస్తున్న ...ఎన్నికల్లో సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్చడంలో మాత్రం విఫలమవు



తున్నారు. గెలిచిన మూడు నెలల్లోనే మోత్కురావుపల్లి-చందుర్తి రోడ్డు ను పూర్తి చేసి బస్సులను నడిపిస్తానని హామీ ఇచ్చి.. గెలిచిన ప్రభుత్వ విప్ గారు.. ఇప్పుడు కుంటి సాకులు చెబుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనరావుపేట మండలం వెంకట్రావుపేట వద్ద భూమిని సేకరించి

మిగతా 9లో

## లాభాల వాటా, సొంతింటి కలను వెంటనే పరిష్కరించాలి



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ చైర్మన్, రాష్ట్ర మంత్రులను కలిసి లాభాల వాట, సొంతింటి కల, ఐటి మినహాయింపుకై కృషి చేస్తున్నామని ఆర్జీ–3 ఏరియా డివిజన్ ఉపాధ్యాక్షుడు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆర్జీ–3 ఏరియా ఓసీపీ–1 ఆపరేషన్స్ సైట్ ఆఫీసులో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో కార్మికులను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. కార్మికులు తెలిపిన సమస్యలకు, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐఎన్టీయూసి చేయబోయే పనుల గురించి, స్వంత ఇంటి కొరకు స్థలం, పెర్క్స్ మీద ఆదాయ పన్ను మినహాయింపు, 35శాతం లాభాల వాటా చెల్లింపుల విషయంపై 11న అన్ని ఏరియా ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటీ సభ్యులతో ఐఎన్టీయూసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ చైర్మన్, మంత్రులను కలిసి సమస్యలను విన్నవించి పరిష్కారం ప్రకటించే విధంగా ఒత్తిడి తెస్తామన్నారు. ఇటీవల ఓసిపీ–1 గని మూడవసారి ఫైవ్ స్టార్ రేటింగ్ గనిగా, రక్షణ పక్షోత్సవాలలో ఉత్తమ పర్యావరణ గనిగా ఎంపికై అవార్డు పొందినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుగుణాకర్, డి. కృష్ణమూర్తి, రాజేశం, టీ. కుమారస్వామి, ఎండి. అన్వర్ పాషా, వలిముహమ్మద్, కే. మల్లేష్, రఫీ, రవికుమార్, సిహెచ్. అన్వేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో మంగళవారం ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి జయంతిని పురస్కరించుకొని కాళోజి చిత్ర పటానికి ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి జీవితం మనందరికీ ఆదర్శ ప్రాయమని వారి జీవితం నుండి స్ఫూర్తి పొందాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కొరకు ఉద్యమించన మొదటితరం ఉద్యమకారులలో ప్రధమంగా చెప్పుకునే పేరు కాళోజియని తెలిపారు. కాళోజి నారాయణ రావు కవిగా వారు చేసిన రచనలు వారి ప్రతిభకు అద్దం పడుతాయని తెలిపారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో అనేక మంది ఉద్యమకారులకు కాళోజి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటీయూసీ బ్రాంచికార్యదర్శి జిగురు రవిందర్, డీజీఎం(ప) అరవింద రావు, డీజీఎం (ఐఈడీ) మురళీ క్రిష్ణ, ధనుంజయ్, డీజీఎం (ఎఫ్అండ్ఎ) రాంచందర్, ఎస్టేట్ అధికారి జే. సునీత, డీవైపీఎం నలివెల్లి వేణుగోపాల్, సీనియర్ పీఓ ఎస్. సాధన్, ఉద్యోగులు సత్యనారాయణ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మానసికొల్లాసానికి క్రీడలు దోహదం

**రాయికల్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**రాయికల్ మండలంలోని మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలను మండల రెవెన్యూ అధికారి నాగార్జున మరియు ఎంపీడీవో చిరంజీవి మండల విద్యాధికారి రాఘవులు ఎంపీవో సుష్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని క్రీడల వల్ల క్రమశిక్షణ అలవర్చుకోవడానికి వ్యక్తి పరిపూర్ణ వికాసానికి ఉపయోగపడతాయని తెలిపారు, గెలుపోటములు సహజమని మానసిక విద్యతో పాటు శారీరక విద్య అవసరమని పేర్కొన్నారు. దాదాపు దీనిలో 18 గ్రామాల నుండి జట్లు వచ్చాయి అదేవిధంగా 350 వరకు క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు వి రమణి ఎస్ జిఎఫ్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజర్ రాజగోపాల్, మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ అనురాధ, ప్రశాం తి,ఎ ఎన్.ఎంజలజ గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నార



## 12న జీఎం కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

### బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి




యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 09 (జనంసాక్షి) : సింగరేణి కార్మిక సమస్యలపై బీఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న అన్ని జీఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి తెలిపారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న దేశవ్యాప్తంగా ప్రధాన కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు దీనిలో సింగరేణి జీఎం కార్యాలయం ముందు నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. తాము బీఎంఎస్ ఆవిర్భావ నుండి కార్మికల సమస్యలపై సెప్టెంబర్ 17వరకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన సమావేశంలో కార్మిక సమస్యలు పరిష్కరించాలని అన్ని గనుల హెచ్ఓడీలకు వినతి పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు. సంస్థ ఆర్జించిన లాభాల నుండి వాస్తవ లాభాలను ప్రకటించి 35శాతం వాటా కార్మికులకు చెల్లించాలన్నారు. అలాగే సంస్థ సీఅండ్ఎండి కార్పోరేట్ మెడికల్ ఆసుపత్రిని గోదావరిఖనిలోనే ఏర్పాటు చేసి అన్ని రకాల సంబంధించిన వైద్య సిబ్బందిని సమకూర్చలన్నారు. కార్మికులకు స్వంతిల్లు కోరికను వెంటనే పరిష్కరించాలన్నా రు. అదేవిధంగా అన్ని సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ కోర్సులను ఏర్పాటు చేసి కార్మికుల, కార్మికేతర పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు వడ్డేపల్లి కుమారాస్వామి, గట్టు శ్రీనివాస్, ముదాం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణ రావు జన్మదిన వేడుకలు

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్




**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మున్సిపల్ సిబ్బంది మంగళవారం కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితంలో కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, ఆయన 2002 నవంబర్ 13 న పరమపదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించిందన్నారు. ఆయన మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్నో రచనలు చేసి ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్,జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య శిబిరం



**మల్లాపూర్ సెప్టెంబర్9 (జనంసాక్షి)** ,మండలంలోని చిట్టా పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో మంగళవారం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించరు. ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు (డెంగ్యూ, మలేరియా,మరియు టైఫైడ్) చేయడం జరిగింది.మరియు మందుల పంపిని చేసి, ప్రజల కు వ్యాధుల నివారణ కోసం ముందస్తుగా తీసుకోవాలిసిన చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం ఎల్ హెచ్ పీ దేవి ప్రసన్న,పంచాయతీ కార్యదర్శి అశోక్, ఈఎన్ ఎం పద్మ,ఆశలు కార్య కర్తలు సునీత, స్వపన్స్,అనుష్,సుమ,జీపీ కరొబార్ పాల్గొన్నారు.

## ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామ జిల్లా పరి షత్ ఉన్నత పాఠలోప్ర జాకవి కాళోజి నారాయణరావు జ యంతిని పురస్కరించుకొని తె ంగాణ భాషా దినోత్సవ వేడు కలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల సమర్పించి నమస్కరించారు. పాఠశాల విద్యార్థులు స్వయంగా రచించిన కవితలు ,పాటలు చదివి వినిపించారు. ప్రధానోపాధ్యాయులు ఎ.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ కాళోజి గారి జీవిత విశేషాలను వివరించారు. ఉపాధ్యాయులు దేవేందర్ చారి, విద్యార్థులకు కాలోజీ గారి తెలంగాణభాషా సేవను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్న

## అప్పుల బాధతో కండక్టర్ ఆత్మహత్య



**కథలాపూర్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కథలాపూర్ మండల కేంద్రంలోని కథలాపూర్ గ్రామ శివారులో కండక్టర్ లక్ష్మీనారాయణ అప్పుల బాధతో గురువారం ఉదయం బలవన్మరణంకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం లక్ష్మీనారాయణ గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో గురి అవుతున్నట్లు, చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై కథలాపూర్ గ్రామ శివారుణ మర్రిచెట్టుకు ఉరి వేసుకున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులు, భార్య ఉన్నారు. ఎస్సై నవీన్ కుమార్, సంఘటన స్థలాన్ని పరిశీలించి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బీసీ నాయకుడిని లక్ష్యంగా చేసిందా అధిష్టానం : కాంగ్రెస్‌లో వివక్షపై ఉత్కంఠ



**కరీంనగర్ సెప్టెంబర్ 9( జనం సాక్షి):**కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, పార్టీ అంతర్గతంగా అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. బీసీ వర్గానికి చెందిన నాయకుడు, కరీంనగర్ ఇన్చార్జ్‌గా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి పురుమళ్ళ శ్రీనివాస్ వ్యక్తం చేసిన ఆవేదనను పార్టీ తగినట్లుగా చూడకుండా, కేవలం ఆయన బీసీ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సస్పెండ్ చేయడం వివాదాస్పదంగా మారింది.:సస్పెండ్ చర్యకు వ్యతిరేకంగా బీసీ వర్గంలో ఆగ్రహం:పురుమళ్ళ శ్రీనివాస్ ఒక సాధారణ రైతు కుటుంబం నుండి ఎదిగిన నాయకుడు. వార్డు మెంబర్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, ఉపసర్పంచ్, సర్పంచ్‌గా మూడు సార్లు పనిచేసి, జడ్పిటిసిగా సేవలందించారు. ప్రజల మద్దతుతో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయనపై చేపట్టిన క్రమశిక్షణ చర్యలు, బీసీ వర్గానికి తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి.ఆయన వ్యక్తం చేసిన సమస్యలు %-% గ్రామ స్థాయిలో పనిచేసిన నాయకుడిగా బీసీ వర్గానికి ఎదురవుతున్న అసమానతలను, రాజకీయంగా వెనుకబాటుతనాన్ని, పార్టీ అంతర్గతంగా ఉన్న విభేదాలను వెలుగులోకి తేవడమే తప్ప, పార్టీలో శాంతిని భంగం చేయాలనే ఉద్దేశం లేదని ఆయన అనుచరులు చెబుతున్నారు.:ఇతర నాయకులపై చర్యలేమీ:అయితే, మరోవైపు వెలిచాల రాజేంద్ర రావు వంటి అగ్రకులానికి చెందిన నాయకుడు, జిల్లా అధ్యక్షుడు కవంపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకుడు బొమ్మ మహేష్ ఫోటోలతో ఎటువంటి ప్రోటోకాల్ పాటించకుండా, కరీంనగర్ వ్యాప్తంగా అనేక బ్యానర్లు ఏర్పాటు చేసినా, పార్టీ నుంచి ఎటువంటి శిక్షాత్మక చర్యలు తీసుకోలేదు.ఇలాంటి వైఖరిపై పార్టీ అంతర్గతంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇస్తూనే, మరోవైపు అగ్రకుల నాయకులకు ప్రత్యేకంగా మద్దతు ఇచ్చి,బీసీ నాయకత్వాన్ని ఉపేక్షించడం రాజకీయంగా సరైనదేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది.:అధిష్టానం స్పందించకపోవడంపై సందేహాలు:సస్పెండ్ చేసిన నాటి నుంచి ఇప్పటివరకు నాలుగు నెలలు గడిచినా, అధిష్టానం ఈ విషయంపై చొరవ చూపకపోవడం పార్టీపై అనుమానాలు పెంచుతోంది. ఈ విషయం పార్టీ నాయకత్వానికి చేరిందా? లేక మధ్యలో ఉన్న నాయకుల ప్రభావంతో ఇదే పరిస్థితి కొనసాగుతోందా? అనే ప్రశ్నలు అడిగే వారున్నారు.:సామాజిక సమతుల్యతపై ప్రభావం:ఈ సంఘటనను కేవలం వ్యక్తిగత వివాదంగా కాకుండా, సామాజిక సమతుల్యతకు సంబంధించిన సంకేతంగా కూడా చూడవచ్చు. బీసీ వర్గానికి చెందిన నాయకులను ఎదగనివ్వకుండా అడ్డుకునే ప్రయత్నంగా, ఇది వ్యతిరేకంగా వ్యాపిస్తే, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉంది. ప్రజల మధ్య అసంతృప్తిని పెంచే అవకాశం ఉన్నందున, సమగ్రంగా విచారణ జరిపి, సరైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ యూత్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తుంది.

## సిర్పూర్ గ్రామంలో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ

### సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్



**మల్లాపూర్, సెప్టెంబర్09 (జనం సాక్షి)** మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు శ్రీ ఆడే ప్రేమ్ మహారాజ్ చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్ధరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీలు దేవ మల్లయ్య, ఎల్లెల జలపతి రెడ్డి, తోట శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోరుట్ల రాములు, పేటపర్తి లక్ష్మి అశోక్, తిరుపతి, విఠల్ నాయక్, గంగ్య నాయక్, గంగాచంద్, భూక్యా తిరుపతి, మల్లేష్ , భీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాళోజి జయంతి



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 09, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం మాజీ జడ్పిటిసి కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు మాట్లాడుతూ కాళోజి ప్రజాకవిగా, ఉద్యమకారుడిగా భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు అన్నారు. నిరంకుశత్వానికి, అరాచక పాలనకు వ్యతిరేకంగా గళమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన మహా మనిషి కాళోజి అన్నారు. కాళోజి జయంతిని సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. వరంగల్‌లోని వైద్య విశ్వవిద్యాలయానికి కాళోజి నారాయణరావు పేరు పెట్టడమే కాకుండా హన్మకొండలో కాళోజి కళాక్షేత్రం నిర్మాణాన్ని చేపటారు. కాళోజి జయంతి సందర్భంగా వారి రచనలను తెలంగాణ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, ప్రాంతయేతరుడు ప్రాంతానికి అన్యాయం చేస్తే ప్రాంతం వెలుపలికి తరిమికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నర్సింహరెడ్డి, మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు మురళీమోహన్, పట్టణ అధ్యక్షకులు ఎడ్ల సందీప్, సీత్యానాయక్, మీసం రాజం, నేవూరి నర్సింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, నర్సింలు, అందె సురేష్, శ్రీకాంత్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## గడ్డి మందు సేవించి చికిత్స పొందుతూ బాలిక మృతి



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 09, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలో నివాస ముంటున్న లకవత్ పరంగి - లలిత దంపతుల కూతురు మధు మతి(16) గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిం ది. మధుమతి 10వ తరగతి చదువు తుంది. పాఠశాలకు వెళ్లడం లేదని తల్లి మందలించగా ఈ నెల 1న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొని చికిత్స పొందుతూ మంగళవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టంకు సిరిసిల్ల ఏరియా హస్పిటల్‌కి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.



## మహిళ సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 09(జలం సాక్షి).**ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు,ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ఎరువులు,విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు,డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టిసి బస్సులు, పెట్రోల్ బంక్ ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగుల మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రాణాలిక ప్రకారం నిర్వహించి రైతులకు నాన్యాతమైన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ దుకాణాలలో ఎరువులు,విత్తనాలు,పురుగుల మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, చేన్నమనేని ప్రశాంత్, లింగాల భూపతి, బైరినేని రాము,మోర లక్ష్మీరాజ్యం,ఎగుర్ల ప్రశాంత్,చోటు, భరత్, చుక్క శేఖర్, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ గ్రామ రైతులకు గ్రామ సమైక్య సంఘం ద్వారా యూరియాను అందించండి



**ముస్తాబాద్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలంలోని కొన్ని గ్రామాలకు యూరియా మహిళా సమైక్య సంఘాల ద్వారా గ్రామాలలో అందిస్తున్నందున ఆ గ్రామలతో పాటు ముస్తాబాద్ గ్రామానికి కూడా యూరియా అందించాలని, ఈ గ్రామం పెద్దదైనందున రైతుల కొరకు రెండు లారీల యూరియాను తెప్పించి, గ్రామ రైతులకు అందించాలని మండల మహిళా సమైఖ్య అధికారిని (ఏపిఎం) కల్యాణిని కోరిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు శీలం స్వామి లు మండల వ్యవసాయ అధికారి చెప్తే మేము డీడీలు కట్టి తెప్పిస్తామని సానుకూలంగా మాట్లాడారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గరాజు గారిని కలిసి ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ రైతుల కొరకు రెండు లారీల యూరియాను తెప్పించి రెండు మూడు రోజుల్లో అందించాలని కోరడం జరిగింది. అలాగే యూరియా చల్లే సమయం దాటి దాటిపోతున్నందున పది రోజుల్లోపు సాధ్యమైనంత వరకు యూరియాను తెప్పించి మండల రైతాంగానికి అందించాలని కోరడం జరిగింది. ఆ తర్వాత సప్లై చేసిన రైతుకు ఉపయోగం ఉండదని కోరడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి సానుకూలంగా స్పందిస్తూ మహిళా సమైక్య ఏపీఎం మాట్లాడి త్వరలో వచ్చే యూరియాను ముస్తాబాద్ గ్రామ రైతులకు అందిద్దామని వారు చెప్పడం జరిగింది. అలాగే మండలానికి అవసరమున్నంతవరకు యూరియాను అందించే విధంగానే జిల్లా అధికారులతో మాట్లాడుతున్నామని వ్యవసాయ అధికారి చెప్పడం జరిగింది.

## మండలంలో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 09(జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో లక్ష్మీనారాయణ కాళోజి పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే తంగళ్ళపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జయంత్ కుమార్ కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సాహితీ రంగానికి ప్రజా కవి కాలేజీ చేసిన సేవలు మరువలేని అని అన్నారు. తెలంగాణ ప్రాంతంలోని ఎందరో కవులకు స్ఫూర్తినిచ్చి మార్గదర్శకుడుగా కాలోజి నారాయణరావు నిలిచారని కొనియాడారు. తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటుగా తన కవితలను ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయులుగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ రమేష్, లక్ష్మణ్ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ హరి ప్రసాద్, ఆర్ ఐ దినేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

### గ్రామ సందర్శనలో బిజెపి నాయకుల విమర్శ



**మంథని, (జనంసాక్షి)** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని బిజెపి నాయకులు విమర్శించారు. రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నాగారం, పెంచికల్ పేట గ్రామ పంచాయతీ లను బిజెపి నాయకులు సందర్శించారు. గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లే ఉన్నాయని ఆరోపించారు. నాగారం గ్రామంలో పారిశుద్ధ్యం, సైడ్ డ్రైనేజీలు క్లీనింగ్ లేక దోమలు ఎక్కువై ప్రజలకు విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గదులు సరిపోక పిల్లలు చాలా ఇబ్బందులు ఉన్నారని ఎన్టిపిసి వారు ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోకి తీసుకొని రిపేర్ చేయించి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాల్సిందిగా డిమాండ్ చేశారు. అలాగే గుట్టకు వెళ్లే దారి బురదమయమయి రైతులు వ్యవసాయ భూములకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని, పెంచికలపేట గ్రామంలో గ్రామపంచాయతీని, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లడం జరిగిందని అక్కడ పిల్లలకు టాయిలెట్స్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వర్షాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారు కానీ కమాన్ పూర్ నుంచి పెంచికల్ పేట వరకు డబుల్ రోడ్డు పనులు మొదలు పెట్టడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గ్రామ సందర్శన ద్వారా తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల అధ్యక్షులు కోయడ సతీష్, మచ్చగిరి రాము, దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్ మల్లారపు అరుణ కుమార్, పంతగాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యాంసుందర్, మోర ప్రశాంత్, పిల్లి చంద్రయ్య, కొమ్ము శ్రీనివాస్, సాగంటి లక్ష్మణస్వామి, కొండిల్ల రామస్వామి, గట్టు శ్రీనివాస్, ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ చైర్మన్ ను సన్మానించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి . బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు. ఆలయ నూతన చైర్మన్ గా మిరుదొడ్డి శేరయ్య ఎన్నికైన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎండి సర్వర్ పాషా, రాసమడుగు సంతోష్ రావు, గూడూరు భరత్, తాళ్ల రాజు, పల్లె సత్యం, జాల బిక్షపతి, శీలం స్వామి, కంచం నరసింహులు, బండి ఎల్లం, ఎండి అన్వర్, దోరకల గణేష్, రామచంద్రం, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## అకారణంగా తొలగించారని మంథని మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మెప్మా సీఈవో బంధం లావణ్య.. మెప్మాలో పనిచేస్తున్న పూసాల రజితను అకారణంగా తొలగించారని ఆరోపిస్తూ... నిరసనగా మంగళవారం పూసాల రజిత మహిళా సభ్యులతో కలిసి మంథని మున్సిపల్ కార్యాలయము ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మద్దతు ప్రకటించి, మాట్లాడుతూ... మంథని మెప్మాలో గత ఐదు సంవత్సరాలుగా పూసల రజిత టిఎల్ఎఫ్ ఆర్ పి గా నిస్వార్థంగా పనిచేస్తున్నారని ఆమెను అక్రమంగా ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం అన్యాయమన్నారు. తనను ఆర్పి గా నియమిస్తామని చెప్పి తొలగించడం అన్యాయమని అన్నారు. ఐదు సంవత్సరాలుగా పనిచేసిన ఈమెను కాదని కొత్తవారికి అవకాశం ఇవ్వడం సరికాదని అన్నారు. ఆమెతో సర్వే తో పాటు ఆడిట్ రికార్డులను రాయించుకొని తీరా ఆమెను తప్పించడం శోచనీయమని అన్నారు.మెప్మా సీఈఓ వెంటనే స్పందించి పునరలోచన చేసి పూసల రజిత కుటుంబం రోడ్డున పడకుండా ఆమెను విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని లేని పక్షంలో ఆమెకు న్యాయం జరిగే వరకు సిఐటియు పక్షాన పోరాడుతామని డిమాండ్ చేశారు.

## మతిభ్రమించి మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి




### విలేకరుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, (జనంసాక్షి) :** రాష్ట్రాన్ని ముందుకు నడిపించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23 నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిట్టడం, ఒర్రడం తప్ప ఒక్క మంచి మాట మాట్లాడలేదని విమర్శించారు. ఎప్పుడు మాట్లాడినా హైట్‌ల గురించి వెయిట్ గురించి తప్పితే మరోమాట లేదని, అసలు మీ హైట్‌కు తగ్గ మెదడు ఉందా..? అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో పిచ్చికూతలు కూస్తుంటే చూస్తూ ఊరుకోలేక, ఈ సమాజం కోసం ఆలోచన చేసే వ్యక్తిగా మాట్లాడవలసి వస్తుందన్నారు. హైదరాబాద్ నీళ్లు మూసి నది కి వెళ్లే కార్యక్రమ శంఖుస్థాపనలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది శ్రీపాదరావు అని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ మాట్లాడారని, అసలు ఎల్లంపల్లి ప్రాజెక్టుపై పూర్తిగా ముఖ్యమంత్రికి అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. 2004లో ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంబిస్తే 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేశారని అన్నారు. 1999 ఏప్రిల్ 13న శ్రీపాదరావు మృతి చెందితే ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎలా కట్టారో చెప్పాలన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని పదే పదే అంటున్న ముఖ్యమంత్రి ఇక్కడి వచ్చి చూస్తారా అని సవాల్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీవద్దకు వచ్చి ఏం డ్యామేజ్ అయిందో చూపించాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఆనాడు కేసీఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, నందిమేడారం గాయత్రీపం పుహౌజ్ పూర్తి చేసి అక్కడి నుంచి మిడ్ మానేరు, కొండపోచమ్మ, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌లను ఎస్సారెస్పీ వరద కాలువలో కలిపిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గొప్ప ప్రాజెక్టులను నిర్వీ ర్యం చేశారని, ఎక్కడ ఐదు వందల బోనస్ ఇవ్వాల్సి వస్తుందోనని యూరియా కొరత సృష్టించారని ఆయన ఆరోపించారు. సమాజం తిరుగబడకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి మంచిగా మాట్లాడాలని సూచించారు.

## బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**బోధన్, సెప్టెంబర్ 9 ( జనంసాక్షి ) :** బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సందర్శించారు. ముందుగా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం యూనిఫామ్ టర్న్ అవుట్ మరియు కిట్ ఆర్టికల్స్ చెకింగ్ చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ బోధన్ ఏసిపి, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , బోధన్ రూరల్ ఎస్సై లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల యొక్క భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది. బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ , అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని , ప్రతి కేసులో నాణ్యమైన , ఇన్వెస్టిగేషన్ చేయాలని సబ్ ఇన్స్పెక్టర్ కు సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు , కళాశాలలో మరియు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి , అట్టి గ్రామాలలో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, అధికారులు మరియు సిబ్బంది నిరంతరం తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట బోధన్ ఏసిపి పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు, బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ, బోధన్ ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, బోధన్ రూరల్ జె. మచ్చేందర్ , ఏడపల్లి ఎస్ఐ ముత్యాల రమ , రెంజల్ ఎస్ఐ చంద్ర మోహన్ పాల్గొన్నారు.

# కాళోజి సేవలు మరువలేని వి.మున్సిపల్ కమిషనర్ రమేష్




**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. మంగళవారం కాళోజి జయంతోత్సవ కార్యక్రమాన్ని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అదనపు తాసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్, కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ తిప్పరాజు రమేష్, అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడుగా ఆయన దేశానికి సేవ చేసిన సేవలు మరువలేనివన్నారు.కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతారని. కాళోజి రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారంగా, కవిత్వం వ్రాసిన ప్రజాకవి గా, హక్కులడిగిన ప్రజల మనిషిగా,ఉద్యమం నడిపిన ప్రజావాది గా, మొత్తం, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి గారని కొనియాడారు.పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడని ,తెలంగాణా ఉద్యమకారుడిగా మరువలేని సేవలు అందించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యసమరయోధుడిగా ఆయన చేసిన సేవలకు గాను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందారని గుర్తు చేశారు.పలు కార్యక్రమాలలో, మండల పరిషత్ సిబ్బంది, తహసిల్ కార్యాలయ,సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళపల్లి హాసిని గౌడ్ జన్మదినం సందర్భంగా రోడ్డు యాచకులకు బట్టల పంపిణీ,అన్నదానం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** మండల కేంద్రంలో మంగళవారం, యాచకులకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కూతురు హాసిని గౌడ్ 10వ జన్మదినం సందర్భంగా 20 నుండి 25 మందికి యాచకులకు మహిళలకు చీరలు, పురుషులకు పాయింట్ షర్టు అందజేశారు. గత 12 సంవత్సరాలుగా కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా, అనాధాశ్రమాల్లో వృద్ధాశ్రమాల్లో మానసిక వికలాంగుల ఆశ్రమాల్లో వస్త్ర దానం చేస్తున్నట్లు, అన్నదానం చేస్తున్నట్లు, నిరుపేదలకు వస్త్రాలు దుప్పట్లు పంపిణీ చేస్తూ, గత ఆరు సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా చలివేంద్రాలు నిర్వహిస్తూ, నిరుపేదలకు ఇప్పటికి 226 పెళ్లికానుకలు బీరువాలు ఇవ్వడం జరిగిందని, హాస్పిటలైజ్ అయిన వారికి నిత్యవసర సరుకులు, చనిపోయిన నిరుపేదలకి నిత్యవసర సరుకులు, హాస్పిటల్స్ లో ఉన్న నిరుపేదలకి మెడికల్ తగ్గింపు బిల్లు ఇప్పించడం, ఆపద ఉన్న ప్రతి చోట అన్ని రకాలుగా సేవలు అందిస్తున్నట్లు, ఎల్లప్పుడూ మా సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని,బి ఆర్ఎస్ బీసీ రిజర్వుడు సుల్తానాబాద్ మండల,ఆశవహ అభ్యర్థి తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్, ఆరేపల్లి సరేష్, దేశెట్టి రమేష్ రమాకాంత్, వినయ్, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మహారాణులు. స్వశక్తితో ఎదుగుతున్న మహిళ సంఘాలు



### మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : మహిళలు మహారాణులని మహిళా సంఘాల మహిళలు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా గత మూడు రోజులుగా మహిళలు తాము తీసుకున్న రుణాల ద్వారా తాము ఏ విధంగా ఉపాధి పొందుతున్నామనీ, తెలిపేందుకు గాను స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గత మూడు రోజులుగా తాము స్వయంగా చేతులతో తయారుచేసిన వివిధ రకాల వస్తువులను విక్రయించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి ఇంట్లో వంటలు ఏ విధంగా తయారు చేస్తాము అదే రీతిలో తయారుచేసి విక్రయించారు. అంతేకాకుండా ఎంబ్రాయిడరీ తమ చేతులతో తయారుచేసిన వివిధ రకాల బ్లౌజులను విక్రయించారు. అంతేకాకుండా వీధి వ్యాపారాల ద్వారా కూడా వస్తువులను విక్రయించడాన్ని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించి అభినందించారు.మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం సంతృప్తిగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా సీ ఓ సరస్వతి తోపాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**సిరిసిల్లఎంపీహెచ్ఎస్ పెద్దూరు పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జన్మదిన సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పద్యపఠన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 25 మంది విద్యార్థులు పాల్గొని పద్యాలను రాగయుక్తంగా, అక్షర దోషాలు లేకుండా, తప్పులు లేకుండా, భావ దోషం లేకుండా పాడి, భావాన్ని కూడా వినిపించడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థి 20 కి పైగా అద్భుతంగా ఆలపించిన పద్యాలు శ్రోతలను ఆకట్టుకొని వీనుల విందు చేశాయి. విద్యార్థులు ఈ విధంగా రాగయుక్తంగా, తప్పులు లేకుండా పద్యాలు పాడడానికి ప్రోత్సహించి, అహర్నిశలు కృషి చేసిన, తెలుగు భాష పై మమకారం పెంచడానికి కారణమైన తెలుగు భాష ఉపాధ్యాయురాలు భాగ్యనగర్ మాధవి ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందిం చారు. ఈ పోటీలకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ హాజరై విద్యార్థులు పద్యాలను ఆలపించిన తీరుకు ముగ్ధులై ,వారిని అభినందించారు. "పుట్టుక నీది.. చావు నీది.. బ్రతుకంతా దేశానిది" అన్న కాళోజీ గారి మాటలను గుర్తు చేస్తూ, విద్యార్థులకు ఆయన గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యా య బృందం గుండెల్లి రవీందర్ ,తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, నాగుల వీణ, నందాల శంకర్, జనగాం రాజమల్లు, ఈరబోయిన,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..



## సుల్తానాబాద్ అదనపు,తహసిల్దార్ గా బాధ్యతలను స్వీకరించిన అన్నపురెడ్డి రాకేష్



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** సుల్తానాబాద్ పూర్తి అదనపు తహసిల్దారుగా, నాయబ్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న అన్నపురెడ్డి రాకేష్ మంగళవారం, బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్గా బాధ్యతలు స్వీకరించిన అన్నపురెడ్డి రాకేష్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన భూ సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేయుటకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన భూభారతి సమస్యలు ఇప్పటివరకు 90% పూర్తి చేయుటకు రెవెన్యూ సిబ్బంది కృషి చేస్తున్నారని, మిగతా 10 శాతం భూ సమస్యలు కూడా జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పరిష్కారం చేస్తామని అన్నపురెడ్డి రాకేష్ స్పష్టం చేశారు. మండలంలోని రైతులు భూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. కాగా తహసిల్దార్ అదనపు పూర్తి బాధ్యతలు స్వీకరించిన అన్నపురెడ్డి రాకేష్ ను రెవెన్యూ సిబ్బందితో పాటు పలువురు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న,వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** పట్టణంలోని స్థానిక వివేకానంద పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. గత కొన్ని సంవత్స రాలుగా,విద్యారంగంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది విద్యారంగంలో చేసిన సేవను గుర్తించి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి చేతులమీదుగా ఘనంగా సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వివేకానంద విద్య సంస్థల చైర్మన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ ,డైరెక్టర్ భూసారపురవీందర్ ,డైరెక్టర్ ఉమారాణి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యా యులు ఇక్బాల్ వివేకానంద ఉపాధ్యాయబృందం,పలు విద్య సంఘాలు అభినందనలు తెలిపారు.

## క్రీడల్లో రాణించాలి. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని కల్పన



సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) : చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖ, డి కల్పన సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న ఎస్ జి ఎఫ్ రెండవ రోజు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం మాట్లాడుతూ చదువుకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్నాము క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించడమే కాకుండా ఉద్యోగ రంగంలో కూడా క్రీడాకారులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ తో పాటు స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** కాళోజి జన్మదినం పురస్కరించుకొని గర్రెపల్లి మోడల్ స్కూల్లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులు పాటలు, నృత్యాలు, బుర్రకథ, పరమానంద శిష్యులు, తెలంగాణా పదాలు, తెలంగాణ సామెతలు వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొండయ్య,మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది,అంటూ తన జీవితాన్ని ధారపోసిన ప్రజాకవి కాళోజి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శ్రీలత, స్వప్న, పూర్ణచందర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కృషి ఉంటేనే విద్యార్థులు బాగుపడతారు



**సదాశివ నగర్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**సదా శివనగర్ మండలం కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసే యువతీ యువకులను దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయుల్లో ఉన్నదని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం ప్రభుత్వ సెలవు ఉన్నందున కాళోజి జయంతి రోజు మంగళవారం నిర్వహించిన సన్మాన సభలో పై విధంగా మాట్లాడారు .ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, అలా ఉంటేనే మన పిల్లలు బావి తారాలకు మేలు చేసేవారిగా తయారవుతారన్నారు. ఉపాధ్యాయులు పూర్వజన్మ లో చేసుకున్న పుణ్యం వల్లనే ఈ జన్మలో ఉపాధ్యాయులుగా అవకాశం దొరికింది అన్నారు. ఉపాధ్యాయుడు ఒక ఉత్పత్తి కేంద్రంగా ఉంటారని వారి వల్లనే దేశంలో ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు శాస్త్రవేత్తలు ఇంజనీర్ తయారవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయునికి సమాజంలో జీవితం ఉన్నంతవరకు గౌరవం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భూంపల్లి ఉన్నత పాఠశాలకు మరియు ప్రాథమిక పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయిలో సన్మానం పొందడం గర్వించదగ్గరన్నారు. పాఠశాలలో ఏ సమస్య వచ్చినా ముందుకు వచ్చి ప్రజలతో చర్చించి సాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలకు చెందిన 13 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లోకేశ్వరరావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి ,నాయకులు ధర్మారావుపేట సురేష్, మాజీ ఉపసర్పంచ్ పి సాయిలు, రెండు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లు సప్న ,నిర్మల దేవాలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ,పడిగేల విట్టల్ ,సాయి రెడ్డి, రాజా గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**సదాశివనగర్ సెప్టెంబర్ 9 ( జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సదాశివనగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో మంగళవారం మండల విద్యాధికారి యూసఫ్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో సంతోష్ కుమార్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి మంచి పౌరులుగా తయారు చేయాలని సూచించారు. అనంతరం ఎంఈఓ పలువురు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవం గురించి వివరిస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో ఎం. దామోదర్ రెడ్డి సదాశివనగర్ హెచ్ఎం, ఎం.రమేష్ ఎల్ ఎఫ్ ఎల్ వజపల్లి సంధ్య కుమారి పిజిహెచ్ఎం కుప్రియల్, స్వరూప రాణి ఎస్జీటీ కుప్రియల్, అరుణ ఎస్ జి టి అమర్లబండ తోపాటు జె. సరిత, సి.రమేష్, సి.సదానంద్, ఎస్. రాజు, ఎం.శ్రీధర్ రెడ్డి, వి. కృష్ణకరరావు, సిహెచ్. అనురాధ, ఎం.రమేష్, ఎం.లింగం, కె. సునీత, షాకీర్ అహ్మద్, ఎం. నాగసుష్మ, పి .అలేఖ్య, యం. సౌజన్య, బి .స్రవంతి ఎస్ ప్రత్యూష లు ఉన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రాజిరెడ్డి, బసంత్ లింగం శ్రీనివాస్ సిఆర్పిలు నందు రావు రాణి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికైన పి. ప్రవీణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం జడ్పిహెచ్ఎస్ ఎర్రబహాడ్ సైన్స్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పి. ప్రవీణ గత ఏడు సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులకు ఆధునిక రీతిలో పాఠాలను బోధిస్తూ పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధిస్తూ అలానే బాసరలో త్రిబుల్ ఐటీ లో ర్యాంక్ వచ్చే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ సైన్స్ ఫెయిర్ లో సైతం జిల్లా స్థాయిలో ఎంపిక కావడం వారి కృషికి నిదర్శనం అహర్నిశలు విద్యార్థుల కోసం పనిచేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రవీణను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం మరియు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.

# పోచారంపై బురదజల్లే వారు ఎంతటివారైనా ఊరుకోం



**బీర్కూర్సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** బైరాపూర్ గ్రామంలో అసైన్డ్ భూములు కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసిన మాట వాస్తవమేనని, కానీ కేవలం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అనుచరులే కబ్జా చేశారని బద్నాం చేయడం సరికాదని బైరాపూర్ సోసైటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొగులుగొండ విమర్శించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో అయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తమ గ్రామం నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బైరాపూర్ గ్రామానికి చెందిన కొందరు నాయకులు గ్రామంలో అసైన్డ్ భూములు కబ్జాలకు గురి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ దగ్గరికి వెళ్లడం అభినందనీయమని, కానీ ఒక పత్రికలో పోచారం అనుచరులే కబ్జాకు పాల్పడ్డారని వ్రాయడం అవాస్తవమని దీనిని తాము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఆ పత్రిక విలేకరి మరోమారు పోచారంపై గానీ, అయన అనుచరులమైన తమపై గానీ, పిచ్చి పిచ్చిగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పోచారం ఎలాంటి వారో బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రజలందరికీ తెలుసని, అయనను ఏమీ చేయలేక ఇలాంటి దుష్ప్రచారాన్ని కొంతమంది నాయకులు సృష్టిస్తుంటే, దానికి కొంతమంది విలేకరులు జై కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు వార్త వ్రాసిన విలేకరిని తాము నిలదీయగా తనకు బైరాపూర్ గ్రామానికే చెందిన గుమ్మ లక్ష్మన్ చెబితే రాశానని అనడంతో ఆ విషయాన్ని తప్పుడు వార్త రాసిన ఆ విలేకరి విజ్ఞతకే వదిలేశామని అన్నారు. ఇకపై ఆలా రాస్తే చూస్తూ ఊరుకోమని ప్రకటించారు. అసైన్డ్ భూముల కబ్జా విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ బైరాపూర్ గ్రామానికి విచ్చేసి అసైన్డ్ భూములపై బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాదవ్ విజయ్ పటేల్, టి. నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి. రాంబాబు, జాదవ్ పండరి పటేల్, పందుల లక్ష్మయ్య, కుమ్మరి సాయిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఘనపురం లక్ష్మణ్, తనబుద్ధి సంజీవ్, డోన్ గాం భూమయ్య, శ్రీరామ్ అనసూయ, కే.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**సైదాపూర్ సెప్టెంబర్ 9( జనం సాక్షి**మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం యూరియా బస్తాల కొరత పై బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను మంగళవారం దహనం చేశారు.పాత బస్టాండ్ నుండి ప్రధాన వీధుల గుండా వద్దురా నాయన కాంగ్రెస్ పాలన, కాంగ్రెస్ గుండెల్లో ఖబర్దార్ ఖబర్దార్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొరతను తీర్చాలని అన్నారు. పోలీసులు పద్ధతిని మార్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ధర్నా చేసి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలు దహనం చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ వాళ్లకు వత్తాసు పలుకుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు సెక్యూరిటీగా ఉండి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేయించారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉందని చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికారులను కాంగ్రెస్ ఏజెంట్లుగా వాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి స్టేట్ కౌన్సిల్ నెంబర్ జంపాల సంతోష్ కందుల శ్రీనివాస్ రెడ్డి చిక్కుల కిరణ్ పెరుమాండ్ల భరద్వాజ అగస్త్య మణికంఠ రఘువరన్ మేకల సంపత్ రెడ్డి గుర్రం ఎల్లయ్య మదన్ మోహన్ రెడ్డి కొల్లిపాక తిరుపతి కత్తుల శ్రీనివాస్ మునిపల అశోక్ ప్రసాద్ రెడ్డి గాజుల రమేష్ వీరన్న సత్యం కుమార్ స్వామి శ్రీకాంత్ కిరణ్ శశిధర్ రెడ్డి గణేష్ రెడ్డి హరి ప్రసాద్ సుదర్శన్ మహేందర్ కుమార్ స్వామి కృష్ణ ప్రసాద్ కార్తీక్ అరవింద్ వెంకటేష్ శ్రావణ్ పున్నం శ్రీను రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**సదాశివ నగర్ సెప్టెంబర్ 9( జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో బిజెపి శాఖ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పేద ప్రజల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని పన్నుల భారమైనటువంటి %+ూ% భారాన్నితగ్గించి నందుకు, భారత ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కృతజ్ఞతలు తెలుపుతూ సదాశివనగర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, చక్రదర్ గౌడ్,జిల్లాల రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు గంగారెడ్డి, పొలాబోయిన సాయిలు, మాజీ ప్రధాన కార్యదర్శి మార రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఏనుగు జైపాల్ రెడ్డి, గంగాధర్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికే రమేష్,భూత్ అధ్యక్షులు ధర్మారెడ్డి, వంశీ, సుభాష్ రెడ్డి,నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రాజమౌళి, సుదర్శన్ రెడ్డి, ఆశన్న బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**పిట్లం సెప్టెంబర్ 09(జనం సాక్షి)**కాలాన్ని ఆయుధంగా మార్చుకొని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహానీయుడు ప్రజాకవి కాళోజి నారాయణరావు అని ఎంపీడీవో రఘు అన్నారు. తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు ప్రజాకవి స్వర్గీయ కాళోజి నారాయణ రావు111వ జయంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా కవి ప్రజల అవసరాల కోసం కాళోజి నిరంతరం కృషి చేశారని తన కవితల ద్వారా రచనల ద్వారా ప్రజలలో స్ఫూర్తి నింపారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు



## మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలి

## అదనపు కలెక్టర్, కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని, జనంసాక్షి :**స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 లో రామగుండం నగరం ఉత్తమ ర్యాంకు సాధించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అండ్ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు అవసరమైన ఎఫ్ ఎస్ టి పి , , డి ఆర్ సి సి , కంపోస్ట్ యార్డ్ , డంపింగ్ యార్డ్ , ఓ డి ఎఫ్ ప్లస్ ప్లస్ దృవీకరణతవం పాటు యంత్రాలు , మౌలిక వసతులు ఉన్నాయని అన్నారు. తడి చెత్త , పొడి చెత్త ఇంటి వద్దనే వేర్వేరుగా సేకరించి రీసైకిలింగ్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఎక్కువ మార్కులు పొందే అవకాశం ఉన్న దృష్ట్యా సిబ్బంది దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ %-% 2025 లో మొత్తం 12, 500 మార్కులు ఉండగా గరిష్ట మార్కులు సాధించడానికి అందులో పేర్కొన్న ప్రతి అంశం పై అవగాహన పెంపొందించుకొని అమలు పరచాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసిన వారికి జరిమానా విధించాలని అన్నారు. ఈ సంధర్భంగా ఎకో వారియర్స్ కన్సల్టెన్సీ ప్రతినిధులు శివ కృష్ణ , కరుణాకర్ , మహేంద్ర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో స్వచ్ఛ సర్వేక్షణ్ -2025 మార్గదర్శకాలు వివరించడంతో పాటు మెరుగైన ర్యాంకు సాధించడానికి అనుసరించాల్సిన మార్గాలపై అవగాహన కల్పించారు . ఈ వర్క్ షాప్ లో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , మెప్మా టి ఎం సి రజనీ తో పాటు వార్డు అధికారులు , సి ఓ లు సానిటరీ ఇన్స్పెక్టర్లు , జవాన్లు , ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాహిత్య వర్గ ప్రతినిధులు మాట్లాడుతూ కాళోజి తన కవిత్వంతో ప్రజల కష్టాలు, ఆశలు, ఆకాంక్షలకు స్వరమిచ్చారు. ఆయన రచనలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. తరువాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో అగ్రగణ్యులు. ఆయన రచనల్లో సమాజంలోని సమస్యలు ప్రతిఫలించాయి. ప్రజల కోసం, తెలుగు సాహిత్యం కోసం చేసిన కృషి చిరస్మరణీయం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ జయరాజ్ అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, సాహితీ మిత్రులు, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య,నాగభూషణం, గంగారాం, నాగరాజు, నరేష్, పవన్ అశ్వక్, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కొత్త పత్తికి ముహూర్తం



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**జమ్మికుంట పత్తి మార్కెట్ కు మంగళవారం 02 బస్తాల కొత్త పత్తిని ఇల్లంద కుంట గ్రామానికి చెందిన దంసాని స్వామి విక్రయానికి తీసుకువచ్చారు.రైతు తెచ్చిన పత్తి బస్తాలకు ముహూర్తం చేసి కొబ్బరికాయలు కొట్టి స్వీట్ లు పంచిపెట్టారు.అనంతరం రైతుకు శాలువా తో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీమతి పుల్లూరి స్వప్న, సదానందం,కమిటి సభ్యులు నాయినేని రాజేశ్వరరావు,మార్కెట్ కార్య దర్శి ఆర్.మల్లేశం,రాజా, మార్కెట్ సిబ్బంది, అర్ధిదారులు, గుమస్తాలు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో సైమా అకాడమీ క్రీడాకారుల ప్రతిభ




**గంభీరావుపేట సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ఆదివారం స్థానిక రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ నందు ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అద్వర్యం లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు మరియు కరాటే పోటీలలో జడ్పీ హెచ్ ఎస్ గర్ల్స్, మోడల్ పాఠశాల విద్యార్థులు, ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు, జడ్పీ హెచ్ ఎస్ దమ్మన్నపేట్ పాఠశాల విద్యార్థులు అందరూ సైమా అకాడమీలో శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి పోటీలలో 28మంది క్రీడాకారులు పాల్గొని 25 బంగారు పథకాలు 3 వెండి పథకాలు సాధించి ఛాంపియన్షిప్ ని కైవసం చేసుకున్నారు అని అకాడమీ కోచ్ విక్రం తెలిపారు. ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులను సైమా అకాడమీ ఫౌండర్ విద్య సాగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా సైమా అకాడమీ కోచ్ లు శ్రీనివాస్, సంజన, కోల అక్షితలు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉషు సెక్రటరీ విక్రం అభినందుంచారు.




# తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**గంభీరావుపేట సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**ప్రముఖ కవి, తెలంగాణ భాషావేత్త కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని, గంభీరావుపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేటలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 35 మంది బాలకవులను సన్మానించడం జరిగింది. తెలంగాణ యాస, భాష ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిందని మన తెలుగువారిని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మన తెలంగాణ యాస గుర్తు చేస్తుందని, తెలంగాణ ప్రాంత వాసులుగా మనం గర్వించదపడే విషయమని ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు ఎమ్. నరేందర్ కె.రాజయ్య తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన

**ముత్తారం సెప్టెంబర్ 09(జనంసాక్షి)** ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లి గ్రామంలో మంగళవారం రోజున జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్,నషాముక్త భారత్ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, పిల్లల రక్షణ,చట్టాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ నిర్ధారణ,అంటరానితనం, బాలల హక్కులు,చట్టాలు, మహిళల హక్కులు గురించి వివరించడం జరిగిందన్నారు అంతేకాకుండా బేటీ బచావో బేటీ పఢావో పథకం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఆడపిల్లలను రక్షించడం,వారికి విద్యను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.బాల్య వివాహాలను నివారించడానికి తీసుకున్న చర్యలు,చట్టాల గురించి తెలియజేశారు.అంగన్వాడీ సేవలు, చైల్డ్ హెల్ప్లైన్ తోపాటు సఖి సేవలు, సీనియర్ సిటిజన్లకు సంబంధించిన సహాయక సేవల గురించి కూడా వివరించారు. పని ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న దాడులకు గురైనట్లు అయితే సంబంధించిన హెల్ప్ లైన్ ద్వారా సప్రదించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ శ్యామల, అవుట్‌రీచ్ వర్కర్ శ్రావణ్, నష ముక్త భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ హెల్ప్లైన్ కౌన్సిలర్ సతీష్, చైల్డ్ హెల్ప్లైన్ సూపర్‌వైజర్ హరీష్, అంగన్వాడీ టీచర్ తిరుమల, ఆశా వర్కర్ సరిత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**పిట్లం సెప్టెంబర్ 09(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన పనులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎంపీడీవో రఘు, పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అని ఆరా తీశారు పనులు వేగవంతంగా అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు బిల్లుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి బిల్లులు చెల్లించేలా కృషి చేస్తారని తెలిపారు. మరియు తదనంతరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశోధ్యం లోపించకుండా శుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# సానిపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోసానిపేట్ లో జరిగిన పాఠశాలలోని ఉపాధ్యాయులు జిల్లా మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయలుగా ఎన్నికైన సందర్భంగా పోసానిపెట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి పాఠశాలలోని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయలయినటువంటి బి. రాజలింగం, ఎండి. షకీల్ మరియు ఎం. నరేష్ రెడ్డి అలాగే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులనటువంటి కె. శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు, పి. నాగభూషణం మరియు డి. నారాయణ లను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఇలాంటి ఉపాధ్యాయులను సద్వినియోగం చేసుకొని వార్షిక పరీక్షలలో గత సంవత్సరం ఫలితాలలో 4 ఐఐఐటి లాగానే ఈ సారి రెట్టింపు ఐఐఐటి లు సాధించాలని విద్యార్థులకి తెలిపారు.

# కేంద్ర మంత్రిని కలిసిన కామారెడ్డి ఎమ్మెల్యే



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కారీ ని మంగళవారం దిల్లీలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజక వర్గంలో ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు మరియు వంతెనలు చాలా దారుణంగా ఉన్నాయని కేంద్ర మంత్రీ దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు.అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రం లో కామారెడ్డి ఔటర్ రింగు రోడ్ కావాలని వాటి ప్లాన్ మ్యాప్ లు మరియు డీపీఆర్ అంచనా వ్యయం చేయించడం జరిగింది. సుమారు 510 కోట్లతో 54 కిలోమీటర్ల పొడవు గల ఔటర్ రింగు రోడ్డు కామారెడ్డి పట్టణం చుట్టూరా అవసరం ఉందనీ ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

## న్యాయం చేయాలని దళిత దంపతుల నిరసన



**ఆర్మూర్, సెప్టెంబర్ 9 ( జనంసాక్షి)** :తమకు చెందిన రెండెకరాల 10 గుంటల వ్యవసాయ భూమి విషయంలో న్యాయం చేయాలని ఇస్సాపల్లి గ్రామానికి చెందిన నిరడి సాయన్న దంపతులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ర్యాంపు పై పడుకొని నిరసన తెలిపారు. గత 12 సంవత్సరాల నుండి సర్వే నంబర్ 126 లో పట్టా పాస్ బుక్ పుస్తకాలు ఉన్నప్పటికీ ఒక ఎకరం భూమిని ఉమ్మెడ మహేష్ దర్జాగా కబ్జా చేశారని, ఇంకో ఎకరం భూమికి దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపాడు.హైకోర్టు ఉత్తర్వులు ఉన్న సంబంధిత అధికారులు మాత్రం సర్వే చేసి హద్దులు గుర్తించడం లేదన్నారు. అరగంటసేపు మండుటెండలో పడుకొని సబ్ కలెక్టర్ వచ్చి న్యాయం చేయాలని కోరారు.ఇట్టి విషయంలో సబ్ కలెక్టర్ చొరవ తీసుకొని ఎమ్మార్వో ను పిలిపించాడు.సాష్టాంగ నమస్కారం తో పడుకొని ఉన్న దంపతులను ఎమ్మార్వో అడిగి తెలుసుకుని సబ్ కలెక్టర్ వద్దకు రావాలని విన్నవించడంతో నిరసనను విరమించారు.దళిత దంపతులు ఇద్దరు ఏడుస్తూ తమ బాధను సబ్ కలెక్టర్ కు వెల్లడించారు.సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో వారు వెను తిరిగారు.

## గ్రామ పాలనాధికారులకు కౌన్సిలింగ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** వివిధ క్లస్టర్లకు కేటాయి ంచిన గ్రామ పాలన అధికారులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ క్లస్టర్లకు కేటాయించిన నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో నమ్మకంతో మిమ్ములను ఇతర శాఖల నుండి మళ్లీ రెవెన్యూ శాఖలోకి తీసుకొని విధులను అప్పగించడం జరిగిందని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మీకు కేటాయిం చిన క్లస్టర్లలో రెవెన్యూ విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ భూముల సంరక్షణ, భూభారతి చట్టం అమలు, ఇతర రెవెన్యూ శాఖలకు సంబంధించిన విధులను సమర్థవ ంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీవో వీణ, కలెక్టరేట్ ఏవో సైద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో కాలోజి జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మంగళ వారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా,ఎస్పీ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ తన కవిత్వం ద్వారా సామాజిక సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన రచనలు, ఉద్యమాలు ప్రజల్లో చైతన్యం నింపాయి. కాళోజీ ఆలోచనలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయి. యువత ఆయన స్ఫూర్తిని తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.అలాగే, కాళోజీ సాధారణ ప్రజల సమస్యలను అక్షరాల రూపంలో ప్రతిబింబించారని, అణగారిన వర్గాల కష్టాలను వెలుగులోకి తెచ్చారని తెలిపారు. ఆయన కవిత్వం ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో నిలిచిపోతుందని, తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎస్పీ అభిప్రాయపడ్డారు.తెలంగాణ భాషా పరిరక్షణకు, ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ నారాయణరావు అని ఎస్పీ కీర్తించారు. భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన కాళోజీ స్ఫూర్తి ప్రజలను ఎల్లప్పుడూ మార్గనిర్దేశం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కే. నర్సింహారెడ్డి, ఆర్ఐలు, డిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు అవార్డులు అందజేత



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 9 జనం సాక్షి**...ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి నాగిరెడ్డిపేట్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనవారికి మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం అవార్డులు అందజేయడం జరిగింది.మండలంలోని లింగంపల్లి,చినూర్, మాల్తుమ్మెద,నాగిరెడ్డిపేట్, కిచ్చన్నపేట్,బంజారా తాండ, గ్రామాలలో ఎస్జిటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్రవంతి, కిష్టయ్య,రమణి,సైలజ, స్వర్ణలత,మూర్తిలకు మరియు లక్ష్మీతులసి ఎల్.ఎఫ్.ఎల్. హెచ్ఎం.ప్రాథమిక పాఠశాల మాల్తుమ్మెద బాలురు,ఆనంద్ ఎస్ఏ.జిల్లా పరిషత్ పాఠశాల తాండూర్,సురేఖ సిఆర్టి.కేజీబీవీ,రాణి పిజిటి తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సన్మానం చేసి అవార్డులు అందజేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల కన్నా ఉపాధ్యాయుల వద్దని ఎక్కువగా ఉంటారని ఉపాధ్యాయుల నుండే విద్యార్థులు చాలా నేర్చుకుంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**పిట్లం సెప్టెంబర్ 09 (జనం సాక్షి)**దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీ ని సులభతరం చేస్తూ,పేద,రైతు మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడంతో మండల బిజెపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం మండల అధ్యక్షుడు గుండా సాయిరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు.దినసరి అవసరాల వస్తువులపై జీఎస్టీ ని తగ్గించినందున జీవన వ్యయం తగ్గుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సాయిగౌండ, లాకవత్ గోపాల్,ప్రధాన కార్యదర్శులు రాజు,దేవేందర్,నాయకులు బెజుగం నర్సింలు,అభినయ్ రెడ్డి,జగదీష్ ,నవీన్,ప్రభాకర్, జిల్లా నాయకులు రాము అశోక్ రాజ్, రవిచంద్ర,నర్సింహా రెడ్డి,శివ,బాలు రాందాస్,బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులు ఉన్న స్థలాన్ని రిజిస్ట్రేషన్ చెయ్యొద్దు



**ఆర్మూర్, సెప్టెంబర్ 9(జనంసాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 8.42 గంటల స్థలాన్ని కోర్టు ఉత్తర్వులు ఉన్నందున అట్టి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయవద్దని భూ యజమాని ఎండి సలీం సబ్ రిజిస్ట్రార్ కు కోర్టు ఉత్తర్వులను అందించారు.ఆస్మా అంజుమ్ అనే మహిళ 2004లో పెర్కిట్ కు చెందిన సర్వేనెంబర్ 380/1 ఉ/2/2/1లో 4.21 గుంటలు, సర్వేనెంబర్ 380/1ఉ2/2/2లో 4.21 గుంటల స్థలాన్ని తుమ్మల రాంప్రసాద్, అసిఫ్ అహ్మద్, నవీన్, నర్సింలు, చిన్న రాజన్న లకు విక్రయించగా వారు బడకల సంతోష్, ఏనుగు సాగర్, ఎండి సలీం, శ్రావణ్ లకు చెందిన స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారని చెప్పారు.ఈ స్థలంపై 2024లో స్టేటస్కో ఆర్డర్ ను ఇచ్చిందన్నారు. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని ఆయన కోరారు.



## మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు

**గంభీరావుపేట సెప్టెంబర్09(జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ , ఆధ్వర్యంలో బాల బాలికలకు సామాజిక భావోద్వేగా పరిస్థితులు సంబంధించిన మరియు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ సి హెచ్ ఓ రమేష్ మరియు రాజేశ్వరి వైద్య సిబ్బంది హాస్టల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు

## మండల్ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈఓ



**కథలాపూర్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని ఎం ఈ ఓ శ్రీ లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఉత్సవాలు మంగళవారం రోజు నిర్వహించండం జరిగింది ఇట్టి, కార్యక్రమంలో కథలపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.అర్జున్ మరియు అంబారిపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిసాన్ రావు, మరియు మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## కాంతి హై స్కూల్‌లో తెలంగాణ భాషా దినోత్సవం



**ఆర్మూర్ సెప్టెంబర్ 9(జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ లోని కాంతి హై స్కూల్ లో తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు,ప్రిన్సిపాల్ కాంతి గంగ్గారెడ్డి ,డైరెక్టర్ వేల్పూర్ శశాంక్ రెడ్డి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు కాళోజిని గౌరవించడం మనందరి బాధ్యత న్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలబృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉన్నత పాఠశాలల్లో కాంప్లెక్స్ స్థాయి సమావేశాలు

**పిట్లం సెప్టెంబర్ 09(జనం సాక్షి)** ఈరోజు పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాథమిక స్థాయి ఉపాధ్యా యులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. మరియు కార్యక్రమంలో కాళోజి నారాయణరావు జయంతి (భాష దినోత్సవం)ను ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ గారు మాట్లాడుతూ భాష ఉన్నతికి కాళోజి నారాయణరావు గారు చేసిన సేవలు ఎంతో అమోహగమని గుర్తు చేశారు .అనంతరం ఒకరోజు శిక్షణను ఉపాధ్యాయులకు సెషన్ల వారిగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రమణ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు అనురాధ, శ్రీలత, ఆర్పీలు ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీధంవిట్టల్, మధుసూదన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పీలు లు హైమద్ పాషా ,గోపాల్ విటవ్వ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

అధికారులకు అప్పగించామనీ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్డు ఎందుకు నిర్మాణం చేయడం లేదో ప్రభుత్వ విప్ సమాధానం చెప్పాలన్నారు.అలాగే రాజలింగంపేట చెరువు కట్ట బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెగితే తాత్కాలికంగా 3లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసి.. పూర్తిస్థాయిలో నిర్మాణం చేద్దామన్న క్రమంలో ప్రభుత్వం మారడంతో రాజలింగంపేట- దేశాయిపల్లి వంతెన, చెరువు కట్ట నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిర్మించడం లేదని వెంటనే వంతెన నిర్మాణం పూర్తి చేసి ఇక్కడి రోడ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇక యూరియా విషయానికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతన్నకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. జగిత్యాల జిల్లాకు 30000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరముంటే... సుమారుగా 24070 మెట్రిక్ టన్నుల యూరియా ఇప్పటివరకు వచ్చిందని, సుమారుగా 5930 టన్నుల యూరియా రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనంగా రుజువు అయిందన్నారు.అలాగే కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని కొబ్బరికాయలు కొట్టారు... భూ సేకరణ విషయంలో చిత్తశుద్ధి లేక ప్రాజెక్టును పట్టించుకోక కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు హైమద్,దాసు,ప్రభాకర్,అజిత్రావు,సత్తి రెడ్డి పాల్గొన్నారు.

### ఇందిర సౌర గిరి జల వికాస పథకం

## లబ్ధిదారులను గుర్తించాలి

**నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

జిల్లాలోని 15 మండలాలలో పోడు భూములలో పంటలు సాగు చేసుకుంటున్న 5009 మందికి 10,172 ఎకరాలకు సంబంధించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పట్టాలు అందించడం జరిగిందన్నారు. పంపిణీ చేసిన పోడు భూములలో సాగు నీటి వసతి కల్పన కోసం సౌర గిరి జల వికాసం పథకం కింద దశల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తొలి దశ లబ్ధిదారుల ఎంపిక కోసం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర గిరి జల వికాసం పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం పక్కాగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనా, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనంసాక్షి కథనానికి స్పందన

### తాగునీటి సమస్యకై ప్రత్యామ్నాయ ఏర్పాటు

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ బోయవాడ కాలనీలో సుమారు గత నెల రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో ఆదివారం జనంసాక్షి పత్రికలో "నీటి కోసం రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా" అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కాలనీవాసుల నీటి సమస్యను తీర్చడానికి ప్రత్యామ్నాయంగా వేరే సింగల్ ఫేస్ మోటారు ద్వారా నీటిని ఏర్పాటు చేశారు. అదేవిధంగా మజీద్ వద్ద మోటారు కూడా బాగుచేయించడం జరిగిందని కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, కాలనీ వాసులు ఉన్నారు.






## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**ముత్తారం సెప్టెంబర్ 09(జనంసాక్షి)**
ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముత్తారం మండలం ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పాల్గొన్నారు.కాళోజీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష,ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని,తన కవితలు,రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు."పుట్టుక నీది,చావు నీది, బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడమే కాకుండా,వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలకు సేవచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

### మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా గాదం సత్యనారాయణ నియామకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా గాదం సత్యనారాయణ, ట్రిబ్యునల్ కోర్టు జారీ ఉత్తర్వులు పతాకాన్ని అందజేసిన మేనేజింగ్ డైరెక్టర్ డోలి సింగ్.ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం మోతె గ్రామానికి చెందిన నేను నా యొక్క ప్రాథమిక సభ్యత్వంను రాజకీయ కక్షపూరితంగా రద్దు చేయడం జరిగిందని, దానిపైన నేను ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించడం జరిగిందని, ట్రిబ్యునల్ కోర్టు నా యొక్క సభ్యత్వంను అమలు చేస్తూ మోతె గ్రామ అధ్యక్షుడిగా , జిల్లా అధ్యక్షులుగా కోర్టు నుండి జారి ఉత్తర్వుల పత్రాన్ని మత్స్య పారిశ్రామిక సహకార అధికారి మేనేజింగ్ డైరెక్టర్ డోలిసింగ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేయడం జరిగిందని,మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అందరికీ అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మత్స్య కార్మికులు పాటించాల్సిన సహకార సంఘం అధ్యక్షులు కొరుపల మహేందర్, ఉపాధ్యక్షులు పాక నారాయణ, కార్యదర్శి కొరుపల సురేష్, మోతె గ్రామ డైరెక్టర్స్ బాలరాజు, రవి, చిన్న రాజులు, సుధాకర్, బాలయ్య, సభ్యులు సాయిలు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా శంకర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురు పూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ ను ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.



## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్..**

**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులైన ఎండి రహమాన్ , ఎండి అరాఫత్, కె అనిత లకు మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. డ్రగ్స్ కు బానిస కావద్దని వారు తీసిన షార్ట్ ఫిలిమ్ కు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాంలలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి.రాజకుమార్, సభ్యులు డా.రవి, ఎల్.రవీందర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా ఆయన కు పూలమాల వేసి స్మరించుకున్నారు. కార్యక్రమం లో పంచాయితీ కార్యదర్శి కావేటి పర్శరాములు, అంబేద్కర్ సంఘం నాయకులు కాశోల్ల దుర్గాప్రసాద్, మైసయ్య, పర్శరాములు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేను.. కవితక్క వెంటే

### బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**
నిజామాబాద్ జిల్లాలో కవిత ప్రతాపం మొదలైంది. జిల్లాలో బోధన్ నియోజకవర్గంలోని నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామం నుండి కల్వకుంట్ల కవిత రాజకీయ రణరంగానికి ఆమె అనుచరులు సిద్ధమయ్యారు. ఆ గ్రామానికి చెందిన బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను పోస్టు ద్వారా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పంపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ నాయకురాలు కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం బాధకరమన్నారు. కవితక్క కు బీఆర్ఎస్ పార్టీ లో జరిగిన అన్యాయానికి నిరసనగా తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. కవితక్క బాటలోనే తాను నడుస్తానని, ఆమె నిర్ణయానికి ఉ కట్టుబడి ఉంటానని అన్నారు. తమ నాయకురాలు ఎంపి, ఎమ్మెల్సీగా అధికారంలో ఉన్న సమయంలో ఆమె వెంట నడిచిన ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు కవిత సస్పెండ్ పట్ల ముఖ్యంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదో సమాధానం చెప్పాలని అన్నారు. జీవన్ రెడ్డి నోరు మెదపకపోవడం వారి చేతకానితనానికి నిదర్శనమన్నారు.

# మాండలికం తల్లి భాష వంటిది

◆భూమేష్, మానేరు రచయితల సంఘం అధ్యక్షులు

◆మారసం ఆధ్వర్యంలో కాళోజి జయంతి వేడుకలు



**సిరిసిల్ల బ్యూరో సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**

సిరిసిల్ల తెలంగాణ మాండలికం తల్లి వంటిదని మానేరు రచయితల సంఘం అధ్యక్షులు గెంట్యాల భూమేష్ అన్నారు. మంగళవారం కాళోజి జయంతిని పురస్కరించుకొని మానేరు రచయితల సంఘం కార్యదర్శి ఆడెపు లక్ష్మణ్ అధ్యక్షతన కాళోజి జయంతి వేడుకలు నిర్వహించారు . కాళోజి చిత్రపటానికి పుష్పాంజలులు ఘటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు భూమేష్ మాట్లాడుతూ తెలంగాణ భాష యాసలో తన సాహితీ ప్రస్థానం కొనసాగించిన కాళోజి నారాయణరావు జీవితంపై ప్రసంగించారు. తెలంగాణ మాండలికం తల్లి వంటిదని అన్నారు. భవిష్యత్ తరాలు కాలోజి నుంచి నేర్చుకోవలసిన అంశాలు వివరించారు. గజల్ కవి బూర దేవానందంకాళోజి కవితను వినిపించారు. డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ కాళోజి సాహిత్యం పై మాట్లాడారు. కార్యక్రమంలో మానేరు రచయితల సంఘం నుంచి ఆడెపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు టి,వి, నారాయణ, డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్,అంకారపు రవి, కామారపు శ్రీనివాస్, అఫిజ్, పోకల సాయికుమార్, అల్లే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన కలెక్టర్

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు-2025 లలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్-పోర్ట్ హై స్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, జిల్లా విద్యాధికారి మాధవి శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా చందుపట్ల తిరుపతి రెడ్డి ఎన్నిక పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కథలాపూర్, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**

కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పోచంపల్లి నరసయ్య తండ్రి ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ సర్పంచ్ మేడిపల్లి సాయిరెడ్డి, సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, జిల్లా రాజు గ్రామశాఖ అధ్యక్షులు పొన్నం నరేందర్ , కోట లక్ష్మీ నరసయ్య, ముంజ రమేష్, కోట నరసయ్య, ఎండి ఇర్ఫాన్, కోట శంకర్, భూ పెల్లి సంజీవయ్య, క్యాతం రాజేష్, కసాడి గంగాధర్, గట్ల కమల్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న బర్దిపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు

**బోధన్, సెప్టెంబర్ 9 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం బర్దిపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం బోధన్ మండల విద్యాధికారి నాగయ్య హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో వెంకటేశ్వర్లు సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఉంటూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి పట్ల వెంకటేశ్వర్లు చూపిన అంకితభావం, విద్యార్థులలో విద్యా నాణ్యత పెంపొందించడానికి ఆయన చేసిన కృషి ఫలితంగా ఈ గౌరవం లభించిందని మండల విద్యాధికారి నాగయ్య అభినందించారు. ఈ అవార్డు ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 9, (జనంసాక్షి)**



ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న శోభారాణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికై అవార్డు అందుకున్న సందర్భంగా వారిని పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కోజన్ కొత్తూర్ సర్పంచ్ ఆవుల మహేష్, కేశపూర్ సర్పంచ్ దాసరి పోశెట్టి, గ్రామస్తులు కౌడ రమేష్,వన్నెల్ దాస్ రవి, బోనగిరి భూమేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు

**కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ మాధవి**

**సైదాపూర్ సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) పరిధిలోని రైతులు నగదు రహిత లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని డీసీసీబ్యాంక్ మేనేజర్ మాదవి కోరారు. మండలం లోని సోమారం గ్రామం లొ ఆర్థిక అక్షరాస్యత-నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బ్యాంక్ మేనేజర్ మాదవి మాట్లాడుతూ బ్యాంకు అందించే తక్కువ వడ్డీ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆమే కోరారు. ఈ కార్యక్రమం లొ బ్యాంక్ సిబ్బంది కిషోర్,రాము,వెన్నంపల్లి సహకార సంఘము సిఇఓ చెల్మల్ల మల్లా రెడ్డి,రైతులు పెరుమాండ్ల రాజబాబు,దోనికేన వేణుగోపాల్,విరగోని మహేందర్, పిట్టల కొమురయ్య,దసారాపు రాజు,కాశాపాక విరస్వామి,తిరుపతి, రాజారత్నం తది తరులు పాల్గొన్నారు.



### ఏఐటియుసి యూనియన్ ని బద్నాం చెయ్యడానికే

# మారుపేర్లు, విజిలెన్స్ బాధితులను ఉసిగొల్పారు..

◆ సమస్య పరిష్కారం ప్రభుత్వం చేతిలో ఉంటే ఏఐటియుసి ఆఫీస్ ముందు ఆందోళన చేయడం సరైంది కాదు..

◆ కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకుల పై మండిపడ్డ సీతారామయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి :**



సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటియుసి ని బద్నాం చెయ్యడానికే మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లను కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకులు ఉసిగొల్పి గోదావరిఖని యూనియన్ ఆఫీస్ ముందు వారిచే ధర్నా చేయించి నా పై మరియు మా యూనియన్ పై నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేయడం గుర్తింపు సంఘం ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తీవ్రంగా ఖండించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు సింగరేణి లో ఉద్యోగాలు కల్పించే సమస్య ఈనాటిది కాదని, గత తొమ్మిది సంవత్సరాలుగా ఉందని, వీరికి ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటియుసి గత ప్రభుత్వ హయాంలో టిబిజికేఎస్ గుర్తింపు లో ఉన్నప్పుడు డిమాండ్ చేయడం జరిగిందని, అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా బహిరంగ సభలో మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చినా అది నెరవేరలేదని, ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత 2024 నవంబర్ 28 జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో ఇట్టి సమస్యను పరిష్కరించాలని యాజమాన్యాన్ని అడగడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు సంఘం గా సింగరేణి లో కొత్త గనులు రావడం కోసం, లాభాల్లో వాటా ప్రకటించడం కోసం, మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల కోసం తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం తో సంప్రదింపులు జరిపేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీరి సమస్యను అడ్డం పెట్టుకొని కొన్ని కార్మిక సంఘాలు, ఏఐటియుసి యూనియన్ వ్యతిరేకులు ఏఐటియుసి ని బద్నాం చెయ్యడానికే వారితో మా ఆఫీస్ ముందు ధర్నాలు చెయడం దుర్మార్గమైన చర్య అని, తీవ్రంగా ఖండిస్తున్నామని, దమ్ముంటే రాష్ట్ర ప్రభుత్వం పై ఆందోళనలు చేయండి మా యూనియన్ పై బాధితులను ఉసిగొల్పడం కాదని ఆయన మండిపడ్డారు. ఏఐటియుసి ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్ లతో సీతారామయ్య వారితో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, ఏఐటియుసి నాయకులు అక్బర్ అలీ, బి.సుదర్శన్, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, అజీం పాషా, బుర్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో కొట్టుకుపోయిన హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటిక రోడ్లును పట్టించుకోని అధికారులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**

వరదల్లో కొట్టుకుపోయిన హౌసింగ్ బోర్డ్ స్మశాన వాటిక రోడ్డును పట్టించుకోని అధికారులని సిపిఎం జిల్లా కార్యదర్శికే చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం జిల్లా బృందం హౌసింగ్ బోర్డ్ స్మశానవాటిక రోడ్డునూ పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మొన్న మొన్నటి వరదల్లో కామారెడ్డి హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిన స్మశాన వాటిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయిందని కనీసం రోడ్ ఎంపట ఒక్కరు నడిచే స్థలం కూడా లేకుండా వరదల ఉధృతికి ధ్వంసమైందన్నారు. జిల్లా అధికారులు ఏ ఒక్కరు ఇటువైపు వచ్చిన పాపాన పోలేదని కనీసం



తాత్కాలిక రోడ్డును నిర్మించలేదని విమర్శించారు. ఇదే కాకుండా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా చెరువులో కుంటలు తెగిపోయి రోడ్లన్నీ ధ్వంసం అయినప్పటికీ ఇంకా అనేక గ్రామాల్లో కనీసం మొరం మట్టి వేయలేదని రాకపోకలు లేక రైతులు గ్రామాల్లో ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సందర్శించి ప్రభుత్వ ఉన్నత అధికారులకు గాని ప్రభుత్వానికి గాని నివేదిక అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నార న్నారు. ప్రధానంగా కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ తమకేమీ పట్టనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడన్నారు.కాబట్టి ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, మూదం అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల సంఘ భవనాలు ఆత్మ గౌరవ ప్రతీకలు

## సంఘ భవనాలు ప్రొసిడింగ్ పత్రాలను అందించిన ప్రభుత్వ విప్

**వేములవాడ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**

వేములవాడ పట్టణంలోని 9, 10, 11, 12 వార్డుల్లో పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రొసీడింగ్ పత్రాలను ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వేములవాడ పట్టణంలో పలు కుల సంఘ భవనాల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిధులు అందజేస్తున్నామని, ఇప్పటివరకు 43 కుల సంఘాలకు రూ. 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసి పత్రాలను అందజేశామని తెలిపారు. కుల సంఘాలలో సమావేశాలు, పండుగలు నిర్వహించుకునే అవకాశం కలుగుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద అట్టడుగు ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. పట్టణంలో ఇల్లు లేని వారికి మొదటిసారి 400 పైచిలుకు ఇళ్లు మంజూరు చేశామని, వాటిలో సుమారు 300 ఇళ్లు బేస్మెంట్ దశ దాటి నిర్మాణంలో ఉన్నాయని, అడుగు స్థలం లేని వారికి కూడా ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగురంగుల బ్రోచర్లు, వీడియోల్లో చూపించిందని, కానీ ప్రజా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి చేసి చూపెడుతోందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు




ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మూలవాగు, గుడి చెరువులో మురికి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఎందుకు ఈ పనులు చేయలేదో ప్రజలే ప్రశ్నించాలన్నారు. కొందరు ఏం జరుగుతుందో తెలియక, పొంతన లేకుండా మాట్లాడుతున్నారని, వేములవాడ పట్టణంలో అభివృద్ధి కళ్లకు కనిపిస్తుండగా ఒకరిద్దరికి మాత్రమే కనిపించడం లేదని వ్యాఖ్యానించారు.మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, గ్రామాలు, పట్టణాల్లో ప్రజల కనీస మౌలిక వసతుల కోసం నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 52 ఏళ్లుగా ఎదురుచూసిన రోడ్డు వెడల్పు పనులు ప్రారంభమైనట్లు, పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. వేములవాడ దేవస్థానానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయడమే కాకుండా, నియోజకవర్గంలో ఇప్పటివరకు 11 33/11 కేవీ సబ్ స్టేషన్లు, ఒక 132/32 కేవీ, ఒక 220 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేశామని తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆశీర్వాదం అందించాలన్నారు.



# ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న అబ్బు కేశవ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :**

పెద్దపల్లి జిల్లా ,కల్వచర్ల గ్రామ పరిధిలోని ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటర్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశిష్టమైన సేవలకు గుర్తింపుగా ఉత్తమ కరస్పాండెంట్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ కోయ హర్ష , డీఈవో మాధవి స్వయంగా అబ్బు కేశవరెడ్డి కి అందజేశారు. విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఆయన చేసిన కృషి విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ.. ఈ అవార్డు నాకు మాత్రమే కాకుండా ప్రగతి విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,తల్లిదండ్రులందరికీ దక్కిన గౌరవం. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో మరింత కృషి చేస్తాను అని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ అవార్డు అందుకున్న సందర్భంగా అబ్బు కేశవరెడ్డి ని అభినందించారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో టీబి ముక్త్ భారత్

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :**

టీబి ముక్త్ భారత్ లో భాగంగా మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహార కిట్స్ ని చైర్మన్ ఆంజనేయులు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాధితో బాధపడుతున్న వారికీ మా వంతు భాగస్వామిగా కిట్స్ ఇవ్వడం చాలా సంతోషం గా ఉందని ఇంకా వీలైతే భవిష్యత్తులో ఈ సంఖ్య పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెడ్క్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు, డివిజన్ చైర్మన్ డాక్టర్ శ్రీశైలం, జిల్లా టిబి కోఆర్డినేటర్ రవిగౌడ్, లక్ష్మణ్, డీపీపీఎం నరేష్, విజయమాల, ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ నవీన్ మరియు ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



# చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

వేములవాడ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)

నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని, బీడీ కార్మికులందరికీ నాలుగు వేలు జీవన భృతి ఇవ్వాలని ఈనెల 11న చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని వారందరికీ వెంటనే ఇల్లు నిర్మించాలని స్థలం లేని వారికి స్థలమిచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని అన్నారు. బీడీలు చేస్తున్న కార్మికులకు 4వేల రూపాయలు జీవన భృతి అందించాలని అన్నారూ. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఈనెల 11న నిర్వహించి చలో కలెక్టరేట్ కి ప్రజలు భారీగా హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్ ,సూరం పద్మ, నాయకులు చిలుక బాబు, సంజన, శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తేజాస్ అకాడమీ విద్యార్థి ఎన్. తేజస్‌కి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలో ప్రథమ స్థానం

## తేజాస్ అకాడమీ డైరెక్టర్ సి.హెచ్. సతీష్ రావు..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన 6వ తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ లో మా తేజాస్ అకాడమీ విద్యార్థి ఎన్. తేజస్‌కి రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలో ప్రథమ స్థానం సాధించారని డైరెక్టర్ సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తేజాస్ అకాడమీ డైరెక్టర్ సి.హెచ్. సతీష్ రావు మాట్లాడుతూ...2025 సంవత్సరం లో సబ్ జూనియర్, జూనియర్ - బాలురు, బాలికల విభాగాల పోటీల్లో మా తేజాస్ డిఫెన్స్ అకాడమీకి చెందిన నిజామాబాద్ జిల్లా విద్యార్థి ఎన్. తేజస్, లెగ్ బ్యాలెన్స్ ఇండివిజువల్ విభాగంలో మొదటి స్థానం సాధించి గర్వకారణంగా నిలిచాడని తెలిపారు. ఈ సందర్భంగా తేజాస్ అకాడమీ డైరెక్టర్ సి.హెచ్. సతీష్ రావు విద్యార్థిని అభినందిస్తూ, యోగాసన క్రీడల్లో ఈ విజయాన్ని ప్రోత్సాహంగా తీసుకొని




మరిన్ని అత్యున్నత స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. తేజాస్ విజయం అకాడమీ శిక్షణ ప్రమాణాలకు, విద్యార్థుల కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# క్రిసెంట్ లో ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** పెద్దపల్లి సుభాష్ నగర్ క్రీసెంట్ పాఠశాలలో మంగళవారం ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను డిఈఓ మాధవి, సిఐ ప్రవీణ్ కుమార్, క్రిసెంట్ స్కూల్స్ చైర్మన్ అయాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలతో గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదగవచ్చని, ఆర్చరీ విభాగానికి చెందిన చికితను ఉదహరించారు. డిఈఓ మాధవి మాట్లాడుతూ జీవితంలో చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయని వివరించారు. క్రీడలు విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సురేందర్, క్రిసెంట్ హై స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డివైఎస్ఓ ఏ. సురేష్, ఎస్జిఎఫ్ సెక్రటరీ కే.లక్ష్మణ్, పిఈటి సంఘం అధ్యక్షులు డాక్టర్. వేల్పుల సురేందర్, పెట టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శోభ, మండల కన్వీనర్లు శైలజ, కుమారస్వామి, సౌజన్య, క్రిసెంట్ హైస్కూల్స్ పిఈటిలు రాజేందర్, మోహన్, నజీమ్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న ఎల్లంకి రజనీ దేవి

**పెద్దపల్లి,సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కు చెందిన ఎల్లంకి రజనీ దేవికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఓ మాధవి అందజేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా ప్రైవేట్ టీచర్స్ విభాగం



నుండి ఎల్లంకి రజినీ దేవి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న ఉపాధ్యాయ సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎల్లంకి రజనీ దేవి సేవలను కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు డిఇఓ మాధవి అభినందించారు. కాగా ఎల్లంకి రజనీదేవికి అవార్డు దక్కడం వల్ల ఎల్లంకి శ్రీనివాస్,మిత్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిది

**- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని పెద్దపల్లి రెవెన్యూ



డివిజన్ అధికారి బి. గంగయ్య అన్నారు. మంగళవారం పెద్దపల్లి ఆర్డిఓ బి. గంగయ్య తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మాట్లాడుతూ సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని .తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 డివిజన్‌లో 54వ జోనల్ రెస్క్యూ పోటీలకు సర్వసిద్ధం

- నేటి నుండి 10,11 తేదిల్లో సింగరేణి వ్యాప్తంగా పోటీల నిర్వహణ
- పోటీల్లో ప్రతిభ కనబరిచిన సభ్యులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక





**యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) :** సింగరేణి బొగ్గు గనుల్లో ప్రమాదాలు సంభవించే సమయంలో వెంటనే స్పందించే రెస్క్యూ సభ్యుల్లో మరింత ప్రతిభను, పోటీతత్వం పెంచేందుకు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 10, 11 తేదిల్లో ఆర్జీ-2 ఏరియాలో రెండు రోజులపాటు జరిగే రెస్క్యూ పోటీలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది. ఆపద సమయంలో మేము ఉన్నామంటూ కార్మికులకు భరోసా, ధైర్యాన్ని కల్పిస్తారు. రెస్క్యూ టీం సభ్యులకు నిరంతరం నైపుణ్యం, చురుకుతనం, ప్రతిభను పెంచేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడుతాయి. దీంతో ప్రతి సంవత్సరం రెస్క్యూ పోటీలను నిర్వహిస్తుంటారు. సింగరేణిలోని ప్రతి వంద మందికి ఒక రెస్క్యూ సభ్యుడిని నియమించాలని, జాతీయ స్థాయిలో సింగరేణి రెస్క్యూకు ప్రత్యేకత ఉంది. గతంలో జరిగిన కోలిండియా స్థాయి పోటీల్లో డబుల్ హ్యాట్రిక్ సాధించి సింగరేణి రెస్క్యూ అగ్రభాగంలో నిలిచింది. ఇటీవల కాలంలో నూతన ఉద్యోగుల సంఖ్య పెరుగడంతోపాటు వీరు కూడా రెస్క్యూలో కొత్త సభ్యుల ఎంపికకు యాజమాన్యం ప్రాధాన్యం కల్పించింది.

**రెస్క్యూ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం...**

**-జీఎం బండి వెంకటయ్య**

రెండు రోజులపాటు జరిగే సింగరేణి రెస్క్యూ పోటీలకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య తెలిపారు. జట్టు సభ్యులతోపాటు టీం మేనేజర్లు, కోచ్‌లకు వసతి సౌకర్యాలు కల్పించామని, ఒక రోజు ముందే జట్లు చేరుకుంటాయని, సంస్థ సీఅండ్ఎండీ డీడీఎంఎస్, డీఎంఎస్ అధికారులు, సింగరేణి డైరెక్టర్లు, అన్ని యూనియన్ నాయకులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా డీడీఎంఎస్ అధికారులు వ్యవహరించనున్నట్లు తెలిపారు.

**పలు విభాగాల్లో పోటీల నిర్వహణ....**

**-రెస్క్యూ జీఎం శ్రీనివాస్ రెడ్డి**

రెస్క్యూ పోటీలు పలు విభాగాల్లో నిర్వహించేందుకు రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. మెయిన్ రెస్క్యూ స్టేషన్‌లో థీయరి, స్టాట్యూటరీ, ఫస్ట్ఎయిడ్, డ్రిల్ పరేడ్, రెస్క్యూ రిలే రేస్ పోటీలను నిర్వహించనున్నారు. జీడీకె. 7ఎల్ఈపీ గనిలో ఫ్రెస్ ఎయిర్‌బేస్, రెస్క్యూ రికవరి వర్క్, క్యాప్టెన్స్ రిపోర్టు పోటీలు నిర్వహిస్తారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆరు జట్ల మధ్య పోటీలు ఉంటాయి. అత్యంత ప్రతిభ కనబరిచిన జట్ల నుండి సభ్యులను రెండు జట్లుగా ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరు జట్లు పోటీల్లో పాల్గొంటే అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన మూడు జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

# లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ లో రెండు గేట్లను ఎత్తి 4వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, సుడా చైర్మన్ లతో కలిసి మంగళవారం రోజు మానేరు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండల పరిధిలోని లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ వద్ద రెండు గేట్లను ఎత్తి 4వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయ. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ జిల్లా పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్.ఈ పెద్ది రమేష్ పాల్గొన్నారు.

